మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 14 జనవరి 2024 పేజీలు 8

# అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

- మున్నూరు కాపులకు అండగా ఉంటా
- ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మున్నూరు కాపు కులస్తులకు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆ సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుతీగల సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని అన్నారు. కుల మతాలకతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాగర్ కర్నూల్ ప్రాంతంలో మున్నూరు సమాజానికి ఏ అవసరం ఉన్న ప్రభుత్వం ద్వారా మిగతా 2లో

# గత పాలకులు అభివృద్ధి ముసుగులో వారి స్వలాభం కోసం పనులు చేపట్టారు

## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత పాలకులు అభివృద్ధి ముసుగులో వారి స్వలాభంకోసం పనులు చేసారే తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఉపయోగం కలుగలేదని లేదని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వనపర్తి,గోపాల్ పేట,రేవల్లి మండల పరిషత్ కార్యాలయాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ప్రజల నుంచి లక్షకుపైగా ప్రజా పాలన దరఖాస్తులు అందడం ద్వారా గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమిటో తెలిపోయిందన్నారు.ఏదుల రిజర్వాయర్ నిర్మాణం లో ఉన్నది మాట్లాడితే ఉలుకు పాటు ఎందుకని ఆయన ప్రశ్నించారు.మట్టి అమ్ముకుని, కమిషన్లు దండుకొని కోట్లు కూడగట్టుకున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించలేదనీ విమర్శించారు. వాస్తవాలు మాట్లాడితే నాయకులకు మింగుడు పడడంలేదన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని,ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకు ప్రభుత్వం పాలన వచ్చిందనీ, లబ్ధిదారుల చెంతకే పథకాలు ఫలాలు చేరుతున్నాయన్నారు. నూరు రోజుల్లో మిగిలిన 5 గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి,తాసిల్దార్ యాదగిరి, సర్పంచ్ రవీందర్, మురళి,ఎంపీటీసీలు నాగరాజు, శాంతమ్మ, కురుమూర్తి, కొండన్న,శశిరేఖ, వెంకటయ్య, కౌన్సిలర్లు సత్యం, విభూది నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచులపైన అవినీతి ఆరోపణలు చేయడం సరికాదు

## - సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎముక జంగయ్య



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ సర్పంచులపైన అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని, మళ్లీ పునరవృతం కాకుండా చూడాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎముక జంగయ్య రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిన తర్వాత బడుగు ,బలహీన వర్గాల సర్పంచ్ లనే టార్గెట్గా అనేక ఒత్తిళ్లకు గురి చేస్తూ, అవినీతి ఆరోపణలు మోపుతూ సస్పెండ్ లకు గురి చేస్తున్నారని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే సర్పంచుల సమస్యలను అర్థం చేసుకొని సర్పంచ్ ల పెండింగ్ బిల్లులని విడుదల మిగతా 2లో

# ఘోర ప్రమాదం



- 44వ జాతీయ రహదారిపై అదుపు తప్పి బస్సు బోల్తా
- షార్ట్ సర్క్యూట్‌తో బస్సు పూర్తిగా దగ్ధం
- ప్రమాదంలో మహిళా మృతి, ఏడుగురికి స్వల్ప గాయాలు



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** అమెజాన్ జగన్ ట్రావెల్స్‌కు సంబంధించిన ఏసి స్లీపర్ బస్సు AP39X4663 శుక్రవారం రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో హైదరాబాద్ మియాపూర్ నుండి చిత్తూర్‌కి బయలుదేరినది మార్గమధ్యంలో జోగులాంబగద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం పదవ బెటాలియన్ హెచ్‌పి పెట్రోల్ బంక్ ముందు నిద్రమత్తులో లారీని ఓవర్టేక్ చేయబోయి జాతీయ రహదారి 44 పై బోల్తా పడిన అమెజాన్ జగన్ ట్రావెల్స్‌కు సంబంధించిన ఏసిస్లీపర్ బస్సు ప్రమాద ఘటనలో సజీవ దహనమైన మహిళ ప్రయాణికురాలు హైదరాబాద్ మెహిది పట్నంకు చెందిన మాలతి (40) హైదరాబాదులోని ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సెంటర్లో సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు, వీరి స్వస్థలం చిత్తూరు, భర్త మారుతి శ్రీనివాస్ రావు చిత్తూరులో వ్యాపారం మిగతా 2లో

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతిరాజ్ వివరణ ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు ఇటిక్యాల పోలీసులు మరియు పదవ బెటాలియన్ పోలీస్ సిబ్బంది మరియు హైవే పెట్రోలింగ్ పోలీసులు హైవే సిబ్బంది వెంటనే స్పందించి ప్రయాణికులను బయటకు తీయడం ద్వారా భారీ ప్రాణనష్టాన్ని నివారించగలిగామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రమాదంలో అరుణ అనే మహిళ 10 తులాల బంగారం తన చేతి సంచిలో మరచిపోగా పోలీస్ వారు ఆ ప్రదేశంలో వెతికి కాలిన బంగారం ను ఆమె కొడుకు భార్గవులకు అప్పగించడం జరిగిందన్నారు.



## ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)





నిర్వహిస్తూనడు సంక్రాంతి పండుగకు భర్త దగ్గరికి వెళ్తున్న సమయంలో సంఘటన చోటు చేసుకుంది, ప్రమాద సమయంలో బస్సులో 36 మంధి ప్రయాణిస్తుండగా 7 మందికి గాయాలు వీరిని అంబులెన్స్ ద్వారా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఘటన స్థలాన్ని గద్వాల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, అలంపూర్ సిఐ రాజు, ఇటిక్యాల ఎస్సై అశోక్ బాబు, అల్లంపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు విజయుడు, గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత పరిశీలించారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముత్రాలి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముదిరాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)




అందించేందుకు పథకాలు ఏవి ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మీ అందరి సహకారంతో నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగం అధ్యక్షుడుతీగల సుభాష్ ప్రధాన కార్యదర్శి పాలమూరు సతీష్ కుమార్ కోశాధికారి తీగల జగదీష్ లతోపాటు సంఘం సభ్యులు మున్నూరు కాపు పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని డిమాండ్ చేశారు, కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన బీసీ సర్పంచు పండుగ పద్మ అంజి యాదవ్ ను గత నెల 20 తారీఖున అక్రమంగా అవినీతి ఆరోపణలు మోపుతూ సస్పెండ్ చేశారన్నారు, సస్పెండ్ వేటను హై కోర్టు కొట్టి పారేసిన ఆ సస్పెన్షన్ ని అమలు చేయడానికి అధికారులు చాలా సమయం పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు, సర్పంచులు రెండు సంవత్సరాలు కరోనా పేరుతో ఏలాంటి బిల్లులు రాలేదని దాదాపుగా రెండున్నర సంవత్సరాలు సొంత డబ్బులు వెచ్చించి గ్రామాభివృద్ధి చేయడం జరిగిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి ఆరోపణల పేరిట గ్రామపంచాయతీ సర్పంచుల పైన, బడుగు బలహీనవర్గాల సర్పంచ్ ల పైన సస్పెన్షన్ల పేరుతో, ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, ఇలాంటి వైఖరులు మానుకొని అభివృద్ధికి సహకరించాలని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎముక జంగయ్య కోరారు, ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ పద్మ , సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, చెన్నకేశవులు, ఏలీసా, కాజా, గణేష్ ,సోమ్లా, భీమ్లా, వెంకటయ్య, రాములు, వెంకటేశం తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్ర

### - ప్రజలతో మమేకమై పనిచేస్తాం

### - డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలతో మమేకమై పనిచేస్తామని డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ నేటి నుండి చేపట్టబోయ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్యులు సైతం ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీ లపై ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో 4200 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ సామాన్యుల బాగోగులు తెలుసుకున్నారని తెలిపారు. భారత్ జోడోయాత్ర ద్వారా కాంగ్రెస్ పునర్ వైభవం వచ్చిందన్నారు. మణిపూర్ నుంచి ప్రారంభమయ్యాయి భారత్ గౌడయాత్ర మూడు నెలల పాటు 15 రాష్ట్రాలు 110 జిల్లాలు 100 లోక్సభ స్థానాలను కవర్ చేయబోతుందన్నారు. భారత్ జోదో న్యాయాయాత్రను ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ ,పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

### - నాగవరం తండాలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ దేశంలో ఏకైక లౌకిక పార్టీ కాంగ్రెస్ అన్నారు.అందు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత కోసం, అభివృద్ధి కోసం నడుం బిగించాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, విభూది నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, షెఫి, లక్కాకుల సతీష్, నాయకులు సత్యశీల రెడ్డి మణిగిల్ల తిరుపతిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, వాలి నాయక్, భాస్కర్ నాయక్ రాజు నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్తాపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉండాలి

### - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** వార్తాపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రము లోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో సూర్య దినపత్రిక కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజల్లోకేందుకు కీలకం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి, హజహర్ అలీ, పోమల్ శ్రీహరి, రవీందర్ రెడ్డి మల్లికార్జున, బోవళ్ళ రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంజన్ కుమార్ యాదవ్, శివకుమార్, నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గిరిజన ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, అధ్యక్షులుగా గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజు నాయక్ ,అసోసియేట్ అధ్యక్షులుగా రవికుమార్, కోశాధికారిగా వెంకట్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా రజిత, ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి రాజేశ్వరి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత సంకిరెడ్డిపల్లి



**శ్రీరంగాపూర్** మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కీర్తిశేషులు దేవని చంద్రయ్య గారి స్మారకార్థం అతని సోదరుడు దేవని శ్రీనివాసులు సహకారంతో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్లో విజేత సంకిరెడ్డిపల్లి ట్రోఫీతో పాటు 30,000 వేల నగదు బహుమతి గెలుపొందారు. అలాగే రన్నరప్ టీమ్ అంజి లెవెన్ ట్రోఫీతో పాటు 20,000 వేల నగదును సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్, పిఎసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు, బీఎస్పీ మండల అధ్యక్షుడు దేవని శ్రీనివాసులు చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రీహరి రాజు, బుచ్చన్న, నుస్రత్, నరేష్ నాయుడు, దేవని చంద్రయ్య కూతురు సుష్మ,వసంతపురం రాజు,కాళ్ళ రాఘవేంద్ర, గంగాధర్, శివ, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సతీష్,శివరాజ్,మారుతి నందన్,రవి మరియు క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ధర్పల్లి గ్రామ పంచాయతీ మొరం భాయి గ్రామానికి చెందిన పండుగ లక్ష్మయ్య మరణించడంతో విషయము తెలిసుకున్న జనంపల్లి దుష్యంత్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెంటనే స్పందించి బాధిత కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు స్థానిక నాయకులు అమ్మాపూర్ మాజీ సర్పంచ్ అంతయ్య ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చేందర్ ఆద్వర్యంలో కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంతూర్ కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో శనివారము సంతూర్ కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు 1. వ బహుమతి .అశ్విని. 2. వ బహుమతి. ప్రస్సన . 3వ బహుమతి .వర్ష. తోపాటు మరో 10.మందికి కన్స లెషన్ బహుమతులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ ఉప సర్పంచ్ రూతు కుమార్ గౌడ్ వెంకటేశ్వర ఏజెన్సీ రాజేందర్. ఎస్ ఓ. జనార్ధన్. కాంతయ్య విజయ్ శంకర్ దత్తాత్రేయ శ్రావణ్ విక్రమ్ రవీందర్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సూర్య దినపత్రిక పాఠకుల అభిమానులతో 2024వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠకులు మాట్లాడుతూ డిజిటల్ మీడియాలో సుదీర్ఘ దీర్ఘ కాలం నుండి మంచి పేరు పఖ్యాతలు సంపాదించిన వార్త కథనాల విషయంలో చాలా వేగంగా ప్రజలకు వార్తలు అందిస్తుందని మీడియా రంగంలో సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక విలేఖరి గువ్వలపల్లి కొండన్న. ఈరన్న. గండి కృష్ణ. మధుసూదన్ గౌడ్. రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పి అడి వన్న భార్య శ్రీమతి పుల్లగూరి చంద్రమ్మ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న మరియు శ్రీరంగాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ చేతులు మీదుగా 5000 వేలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతురా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీరం రాజశేఖర్ రెడ్డి , మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జమ్మన్నగారి ఆశన్న శ్రీరంగాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు ,యువ నాయకులు గొల్లవాలా పరుశరాముడు మరియు మండల కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం నాడు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా గెలిచిన వారం రోజులు లోపే రెండు గ్యారెంటీలను అమలుపరచాలని తెలిపారు మిగతా పథకాలు వందరోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు జిల్లాలో 14 కోట్ల రూపాయలు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశామని గోపాల్పేటలో మండలంలో 79 చెక్కులు మంజూరైనట్లు వివరించారు గత టిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు రేషన్ కార్డులు రుణమాఫీ వంటి హామీలు నెరవేర్చకుండా మా ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేసి ఉంటే వేలకొద్ది దరఖాస్తులు ఎందుకు వస్తాయి అని ప్రశ్నించారు గోపాల్పేట మండలంలో 12250 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రెండో పంటకు సాగునీరు ఇవ్వడంలేదని చెప్తున్నారని కానీ ఎన్నికల ముందు కాల్వ ద్వారా సాగునీటిని వృధాగా వదిలారని ఆ పాపం కట్టుకున్నది మీరు కాదా అని అన్నారు అనంతరం మహిళలతో సహా పంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య జెడ్పిటిసి మంద భార్గవి సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో హుస్సేన్ అప్ప సర్పంచి శ్రీనివాసులు కోఆప్షన్ సభ్యులు మతిన్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఏదుల సర్పంచి నాగమణి నాయకులు అచ్యుత రామారావు శివన్న కొంకి వెంకటేష్ సుధాకర్ రావు పర్వతాలు గంట వెంకట్ రెడ్డి పర్వతాలు గోపాల్ శేఖర్ నాగ శేషు యాదవ్ ఎండి బాల పిరు నరేందర్ మేస్త్రి బాలయ్య.

## రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు మద్దతు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు తన కారుకి స్వయంగా యాత్ర పోస్టర్ అతికించి యాత్రకు మద్దతు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ అనుసరించి తన సొంత వాహనంపై భారత జోడో న్యాయ్ యాత్ర స్టిక్కర్ అతికించి యాత్రకు మద్దతు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటింటికే 'అయోధ్య' రాముడి అక్షింతలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామంలో శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి అయోధ్య రామున్ని అక్షింతలను పంపిణీ చేశారు. వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతోందని, ఈ నెల 22న జరిగే రాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రజలంతా పండగలా జరుపుకోవాలన్ని గ్రామ భక్తులు సూచించారు. శ్రీ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు శ్రీ రామ జయ రామ అంటు ఆ రాముని నామస్మరణ, సంకీర్తనలు చేస్తూ అక్షింతలను ఊరేగింపుగా గ్రామ పురవీధుల్ల గుండా వెళ్లి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రినీ కలిసి, పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** అనారోగ్యం నుండి కోలుకుంటున్నా తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖల మంత్రి నీ, వారి నివాసంలో పరామర్శించి యోగక్షే మాలు అడిగి తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు గురించి మంత్రి తో చర్చించడంతో ,సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తర్నికల్‌లో యోధ్య శ్రీరాముని అక్షతలు పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శనివారం అయోధ్య శ్రీరాముని అక్షతలను తాళ్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంగళ హారతులతో అక్షతలకు స్వాగతం పలుకుతూ గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని సురేష్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కటిక లింగోజి, వార్డు మెంబర్ వెంకటయ్య, శ్రీధర్ గౌడ్, జరుపటి గణేష్, దస్తగిరి, వడ్డే సాయి, మహిళలు రాణి, అంజలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన చిన్న జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జెడ్పిటిసి, మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన ఉప్పల ట్రస్టు ద్వారా మూడు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని తన అనుచరుడు గణేష్ బాధిత కుటుంబానికి అందజేశారు, కుటుంబానికి ఉప్పల ట్రస్టు అండగా ఉంటుందన్నారు, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు, దారమోని గణేష్, గ్రామ మాజీ సర్పంచ్ పరుశురాములు, వార్డు మెంబరు ప్రభాకర్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ వ్యక్తి మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు నాగర్ కర్నూల్ నుండి మహబూబ్నగర్ వెళుతుండగా మంగనూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన జాలం నాగేష్ 26 అనే వ్యక్తి బైకుపై రోడ్డుపైన వెళ్తుండగా ఆర్టీసీ బస్సుకు బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మృతునికి గత ఆరు నెలల క్రితం వివాహం జరిగినట్లు స్థానికులు తెలిపారు మృతుని తండ్రి జాలం శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నూరు గ్రామానికి చెందిన బొక్కలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి పంపించిన 5000 రూపాయలను అందజేశారు గ్రామానికి చెందిన బొక్కలయ్య మృతి చెందిన విషయాన్ని మండల ఇన్చార్జి సత్య షీలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి ఈ రూపాయలను పంపించారు దీంతో గ్రామ నాయకులు మృతుడి భార్య కు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దీరమల్లు యాదవ్ సత్తన్న నరసింహ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

- ఆగ్రహంతో భర్తను హత్య చేసిన బంధువులు
- మృతదేహాలను పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలు,వేధింపుల కారణంగా ఓ వివాహిత ఆత్మహత్య చేసుకోగా ఆమె భర్తను హత్య చేసిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన సింధు(26)కు అచ్చంపేట పట్టణంలోని శ్రీరామ్ సగ్రాం హాస్పిటల్లో పనిచేస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన నాగార్జున(27)తో కళాశాలలో చదువుతున్నపుడు పరిచయం ఏర్పడింది. మూడు సంవత్సరాల క్రితం వీరు ఆర్య సమాజ్ లో ప్రేమ వివాహం చేసుకొని అచ్చంపేటలో నివాసం ఉంటున్నారు. కొంతకాలం పాటు సవ్యంగా సాగిన వీరి వైవాహిక జీవితంలో కుటుంబ కలహాలు గొడవలు ఆరంభం అయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సింధు తమ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.కొన ఊపిరితో ఉన్న ఆమెను అచ్చంపేట పట్టణంలోని శ్రీరామ్ సరామ్ ఆసుపత్రిలో డాక్టర్ కృష్ణ సిపిఆర్ ప్రథమ చికిత్స చేశారని, తదుపరి పరిస్థితి విషమంగా ఉండడంతో నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించడంతో మరింత విషమంగా ఉంది అని వైద్యులు చెప్పారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుండి హైదరాబాద్ కు తరలించారు. ఈ క్రమంలో తీసుకెళ్తూ ఉండగా మార్గమధ్యలో సింధు మరణించింది. సింధు మరణించడంతో ఆమె కుటుంబ సభ్యులు భర్త నాగార్జునను సముదాయించి వేరే వాహనంలో అతన్ని అదుపులోకి తీసుకొని, వాహనంలోనే చితక బాది చిత్రహింసలకు గురి చేయడంతో రంగారెడ్డి జిల్లా ఆమనగల్ సమీపంలో మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కాగా తమ కూతురు ఆత్మహత్యకు గత కొన్ని సంవత్సరాలుగా నాగార్జునకు అండగా నిలిచిన డాక్టర్ కృష్ణ, అతని భార్య హేమలత కారణము అని మృతురాలి తల్లి ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి అచ్చంపేట ఎస్సై గోవర్ధన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఏదీ ఏమైనప్పటికీ కుటుంబ కలహాలతో రెండు నిండు జీవితాలు భలి కావడం పలువురిని కంటనీరు పంటించింది విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సింధు మృతదేహాన్ని కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుడు నాగార్జున మృతదేహాన్ని చూసి ఆందోళన వ్యక్తం చేశారు ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శాసనూల్ గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ జలశక్తి రాజ్ కుమార్ మిశ్రా ఐఏఎస్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి ప్రతి స్కీముకి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రతి స్కీము గ్రామాల్లో ఉన్న ప్రతి పేదవాడికి అందించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు అలాగే అక్కడ ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ ఉజ్వల పథకానికి సంబంధించి మరియు హెల్త్ కు సంబంధించిన వాటిని పరిశీలించడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించినటువంటి అధికారులు వారు అమలుపరిచే కార్యక్రమాలను గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ కాంతమ్మ గారు యూపీఐ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాసమూర్తి నాబార్డ్. ఎంపీడీవో రాఘవ. డిడియం షణ్ముఖ చారి ఎల్‌డిఎం అయ్యప్ప రెడ్డి ఏడిఏ సక్రియ నాయక్ ఎంపీ ఓ భాస్కర్ పంచాయతీ కార్యదర్శి కౌసల్య సర్పంచ్ మల్లన్న మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# తాహాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

### - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపిట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం లో భాగంగా శనివారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన 37 మంది లబ్ధిదారులకు రూ 37, 04,292/- విలువైన కళ్యాణ లక్ష్మీ పథకం చెక్కులను ఒక్కొక్కరికి 1,00,116/- రూపాయల ప్రకారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గతంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులు పొందాలంటే నెలలు నెలలు ఎదురుచూడాల్సి పరిస్థితి ఉండేదని, వచ్చినా కూడా అవి జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం మాత్రం జరిగేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు, రాదని ఆయన మాట్లాడారు. గత వార క్రితం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో రేవల్లి మండలం నుంచి 8 వేల పైగా దరఖాస్తులు వచ్చాయని, వాటిని చూసేనా గత పాలకుల నిర్లక్ష్యం ఏమిటో బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలని, అలాగే ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి కూడా కాంగ్రెస్ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీదేవి ఎంపీపీ సేనాపతి సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ఉమ్మడి మండల ఇంచార్జ్ మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాల్పేట విద్యార్థులు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రమాకాంత్ పిడి సురేందర్ రెడ్డి తెలిపారు జనవరి 16 నుండి ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో జరుగు జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీల కు ఎస్ జి ఎఫ్ అండర్ 14 టోర్నమెంట్ కి ఎంపికయ్యారు నవంబర్ 17 నుండి 19 వరకు గద్వాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రశాంత్ శైలజ మాధవి లు ఎనిమిదో తరగతి విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించిన శానాయిపల్లి సర్పంచ్ లక్ష్మీ వెంకట స్వామి



**రేవల్లి మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని శానాయపల్లి గ్రామంలో సర్పంచ్ లక్ష్మీ వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులకు ముగ్గుల పోటీ నిర్వహించారు పోటీలలో విజేతలకు గ్రామస్తుడు పెద్దిరెడ్డి జావాహర్ రెడ్డి కుటుంబం బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల గురించి సర్పంచ్ లక్ష్మీ వెంకటస్వామి మాట్లాడుతూ ముగ్గుల పోటీకి గ్రామస్తులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని 16 మంది పోటీలలో పాల్గొనగా వారిలో ముగ్గురు విజేతలుగా నిర్ణహించి బహుమతులు ప్రధానం చేశారు అని తెలిపారు.మొదటి బహుమతి 3016 /- రూపాయలు ఎస్ స్వాతి,రెండవ బహుమతి 2016/- రూపాయలు అనుషా,మూడవ బహుమతి 1016/- మనీషా లు గెలుచుకున్నారు అని తెలిపారు. మీగత పోటిదారులందరికీ 300/- రూపాయలు బహుమనంగా ఇచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు.

## గోదా కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 14వ తేదీ ఆదివారం నాడు జరుగునున్న శ్రీ గోదా దేవి కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా ధనుర్మాసములో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ గోదా కళ్యాణం ఉత్సవం ఈనెల 14వ తేదీ ఆదివారం నాడు ఉదయం పదిన్నర గంటలకు దేవస్థానం ప్రధాన అర్చకులు కారంపూడి కృష్ణమాచార్యుల నేతృత్వంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి అశేష భక్తజనానికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, కళ్యాణోత్సవం అనంతరం భక్తాదులందరికి అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆయన అన్నారు. అత్యంత శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించే ఈ వేడుకలను తిలకించేందుకు భక్తాదులు అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల కే టికెట్లు ఇవ్వాలి..

- రెడ్ల ఆధిపత్యం ఇంకానా?
- 70 శాతం ఉన్న బీసీలకు టికెట్లు ఇస్తేనే నిజమైన సామాజిక న్యాయం
- బీసీ యువత ఇప్పటికైనా మేల్కోవాలి
- బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల నేతలకు టికెట్లు కేటాయించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు. మహబూబ్నగర్లోని బీసీ సమాజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో 70 శాతం ఉన్న బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా బీసీలకు న్యాయం జరగదని అన్నారు. తరతరాలుగా రెడ్డి సామాజిక వర్గం జిల్లాలో బీసీలను రాజకీయంగా ఎదగకుండా కుట్రపన్ని అణిచి వేస్తున్నారని విమర్శించారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా బీసీలను చైతన్యవంతం కాకుండా రెడ్డి సామాజిక వర్గం పక్కా ప్రణాళికతో అలచివేస్తుందని ఎద్దేవా చేశారు. పేరుకే బీసీలకు న్యాయం చేస్తామని చెప్పే రాజకీయ నేతలు పార్టీల అధ్యక్షులు ఇప్పటికైనా పునరాలచిన చేయాలని కోరారు. ఇప్పటికే బీసీలు కుల వృత్తులు కోల్పోయి వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. బీసీలను ఆదుకోవడంలో అన్ని ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాజకీయపరంగా విద్యాపరంగా చైతన్యవంతమైనప్పుడే బీసీ కులాలు ఆర్థికంగా నిలబడగలుగుతామని అన్నారు. బీసీలకే టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీల అధిష్టానంకు బీసీ సమాజ్ తరపున లేఖలు రాస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బీసీలకు కాకుండా రెడ్లకు టికెట్లు కేటాయిస్తే ఆయా పార్టీలను ఓడించాలని బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు. మన ఓటు మనోనికి వేసుకుందాం.. పరాయి వాడిని ఓడిద్దాం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రధానంగా బిజెపిలో బీసీ నాయకుడైన శాంతి కుమార్ కు టికెట్ రాకుండా రెడ్డి సామాజిక వర్గం నేతలైన జితేందర్ రెడ్డి డీకే అరుణ లు అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాజకీయం వారి వారసత్వమా అని నిలదీశారు .బీసీలకు కూడా అవకాశం ఇవ్వాలని బిజెపి అధిష్టానానికి డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున గతంలో బీసీలకు ఇచ్చిన చరిత్ర ఉన్నదని ఈసారి కూడా బీసీలకు టికెట్లు ఇవ్వాలని కోరారు. టిఆర్ఎస్ లో కూడా ఈసారి బీసీలకే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఇద్దరు మాత్రమే బీసీ అభ్యర్థులు పార్లమెంటుకు ఎన్నికయ్యారని, 70 శాతం ఉన్న బీసీలంతా ఐక్యతతో తమ ఓటు తమ వేసుకుందామని నినాదంతో ముందుకెళ్లి ఈసారి పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థిని పార్లమెంట్ పంపుదామని ఆయన అన్నారు.. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సర్వేలనీ, గెలుపు గుర్రాలు అంటూ అగ్రవర్ణాలకి అగ్ర తాంబూలం ఇస్తూ టికెట్లు కేటాయిస్తున్నారని ఈ దఫా మాత్రం బీసీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి నుంచి శాంతి కుమార్, డీకే అరుణ, జితేందర్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు, వీరిలో శాంతి కుమార్ గారికి బీసీలలో మంచి పట్టు ఉన్న నాయకుడిగా పేరు ఉంది.. రెండుసార్లు ఎంపీ సీట్ ను త్యాగం చేసిన వ్యక్తిగా, ఉన్నతమైన ఉద్యోగాన్ని సైతం వదులుకొని పార్టీ కొరకు కష్టపడుతున్న వ్యక్తిగా నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తింపు ఉంది.. భారతీయ జనతా పార్టీ కూడా ఈసారి బీసీలకు ప్రాముఖ్యత ఇస్తున్న ఈ సందర్భంలో మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా శాంతి కుమార్ గారికి సీటు కేటాయిస్తే వారికి బీసీ సమాజ్ సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. గద్వాల నియోజకవర్గంలో బీసీల కొరకు తమ సీటును త్యాగం చేసిన డీకే అరుణ ఈసారి పార్లమెంటు సీట్ కూడా త్యాగం చేసి బీసీ అభ్యర్థి అయిన శాంతి కుమార్ గెలుపునకు కృషి చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు..గద్వాల నియోజకవర్గంలో బీసీల వ్యతిరేకికా ముద్రపడిన డీకే అరుణ గద్వాలలో తమ పార్టీకి డిపాజిట్ కూడా దక్కించుకోలేదు. ఇటువంటి పరిస్థితిలో మళ్ళీ మహబూబ్నగర్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉంట అంటూ ప్రకటనలు చేయడం బీసీ సమాజ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అక్కడ చెల్లని ముఖం మహబూబ్నగర్లో ఎలా చెల్లుతుందన్నారు. జితేందర్ రెడ్డి కుమారుడికి గత అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఓడిపోవడం జరిగింది.. కనుక ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో జితేందర్ రెడ్డి పోటీలో ఉండకుండా బీసీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వంశీచందర్ రెడ్డి, మన్నే జీవన్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థులంటు ప్రచారం చేసుకోవడం చూస్తే బీసీ అభ్యర్థి ఎవరు కాంగ్రెస్ పార్టీకి కనబడటం లేరా పార్టీలో సీనియర్లుగా ఉన్న ఎన్ పి వెంకటేష్ ,సంజీవ్ ముదిరాజ్ పేర్లను పరిశీలిస్తే బాగుంటుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆల వెంకటేశ్వర్లు రెడ్డి పేర్లు ఇలా చాలానే వినబడుతున్నాయి. టిఆర్ఎస్ పార్టీ వారికి బీసీలు ఎవరు కనబడటం లేదా అని ఆయన అన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని బీసీ అభ్యర్థులను ప్రకటిస్తే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఆర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**పాలమూరు మేజర్‌న్యూస్:** సిఐటియు భూత్పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి మండలంలోని వివిధ గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు కూడా ఇస్తున్నామన్నారు. మహిళల్లో, చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ సామాజిక స్పృహ కలిగించడం కోసం ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. న్యాయ నిర్ణేతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎన్నిక చేసి ప్రథమ బహుమతి కింది ఎన్నికైన స్నేహకు 500 రూపాయలు, ద్వితీయ బహుమతి కింద ఎన్నికైన ఖ్యాతి, భవానిలకు 300 రూపాయలు, తృతీయ బహుమతి కింద ఎన్నికైన లలితకు 200 రూపాయలు మరియు కన్సోలేషన్ కింద ఎన్నికైన వారికి 100 చొప్పున స్థానిక కౌన్సిలర్ లింగగళ్ళ రామకృష్ణ చేత బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు జి.నారాయణ అమిస్తాపూర్ హమాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, యాదయ్య, కోశాధికారి యాదయ్య, శ్రీశైలం మహిళలు, చిన్నారులు యువకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. శనివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో రామాంజనేయ యూత్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్, కబడ్డి టోర్నమెంట్ లను ప్రారంభించారు. అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడాకారులకు సహకారం ఎల్లపుడు ఉంటుందని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, సతీష్, రమాకాంత్ రెడ్డి, ఆంజనేయులు, విక్కీ, శ్రీను, తదితరులు ఉన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పూర్వవైభవం

**- కటకం మృత్యుంజయం**

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల నుండి అక్రమ ఇసుక రవాణా కు అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కటక మృత్యుంజయం అన్నారు. అధికారులు అండ దండలతోనే ఇసుక ప్రక్క జిల్లాలకు వెళుతుందని ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కటకం మృత్యుంజయ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం రావణ కాష్టంల చేసిందని, ఉన్న వనరుల న్నీ దోచుకుపోయారని ఆరోపించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పూర్వ వైభవం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో ఇష్టం వచ్చిన ట్టు మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్లలో అవినీతి జరిగిందన్నారు. ఇసుకతో పాటు బండల్ని కూడా అమ్ముకు న్నారని, బావుపేట ప్రాంతంలో 150 కి పైగా అక్రమ స్టోన్ క్రషర్లు ఏర్పాటు చేసి కంకరను అనుకుం టున్నారని ఆరోపించారు. అక్రమ ఇసుక అక్రమ రవాణా పై అధికారులు కొరడా జూలిపించా లని లేకుంటే దాని వెనుక వారి ప్రమేయం ఉందని అర్థమవు తుందని అన్నారు. ప్రభుత్వాలు మారాయని ఇప్పటికైనా అధికారులు కూడా తమ ప్రవర్తనను



మార్చుకోవాలని మృత్యుంజయం హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, కల్లూరి చందన, ఎండి గౌస్, దొమ్మాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లరి ఆంజనేయులు 47 ఉపాధి నిమిత్తం రోజు సిరిసిల్లలో సాంచెలు నడపడానికి వెళ్లి వచ్చేవాడు. పనిచేసుకుంటూ సిరిసిల్లలో గుల్ ఫారం కల్లుకి అలవాటు పడి రోజు పని అయిపోయిన తర్వాత తాగి ఇంటికి వచ్చేవాడు యధావిధిగా పని ముగించుకొని 11 వ తేదిన కల్లు తాగేసి ఇంటికి అందాద 7:30 గంటలకు వచ్చాడు బట్టలు చేంజ్ చేసుకున్న తర్వాత బయటికి వెళ్లినాడు అని ఇంట్లో వాళ్ళు అనుకున్నారు తిరిగి రాకపోయేసరికి ఆరోజు రాత్రి మరుసటి రోజు చుట్టు ప్రక్కల గ్రామాలలో వెతికారు. ఏక్కడ ఆచూకీ దొరకలేదు శనివారం ఉదయం దాదాపు 9 గంటల సమయంలో ఇంటిలో సాద బావిలో దుర్వాసన రావడంతో అందులోకి చూసేసరికి బావిలో శవమై తేలాడు. మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. సీఐ వెంట హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య సిబ్బంది రామస్వామి మురళీమోహన్ గంగారం ఉన్నారు.

## మండల స్వర్ణకార సంఘ అధ్యక్షులుగా వేగ్గళం రాధాకిషన్.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల స్వర్ణ కారుల సంఘం నూతన కమిటీ ఎకగ్రీవంగా శనివారం ఎన్నికైంది. అధ్యక్షులుగా వేగ్గళం రాధా కిషన్, ప్రధాన కార్యదర్శి గా వేగ్గళం బాలనాగాచారి, కోశాధికారి గా వేగ్గళం శంకర్, ఉపాధ్యక్షులుగా అనుపురం చీరంజీవి చారి, వేలుసోజు వెంకటేష్, వేగ్గళం పరిపూర్ణ చారి, గౌరవ అధ్యక్షులు గా ఎర్రోజు చంద్ర శేఖర్, సలహా దారులు గా చిలుముల శ్రీనివాస్, ఎర్రోజు రవీంద్ర చారి, కలికోట రవీంద్ర చారి, ఎర్రోజు సత్యనారాయణ లు ఎన్నికయ్యారు. వివిధ గ్రామాల స్వర్ణకార సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో తంగళ్ళపల్లి మండలం లోని నర్సింలపల్లె, రామచంద్రపురం, జిల్లాల, మల్లాపురం, బస్వాపూర్ నుండి 200 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో జెడ్పిటిసి పుర్మాని మంజుల లింగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్, మునిగల రాజు, మల్లేశం యాదవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



గంగాధర మండలం మధుర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ గోధా రంగనాయక స్వామి కళ్యాణోత్స వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. కాగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సంక్రాంతి పండుగను సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షులుగా కొత్త శ్రీనివాస్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ శనివారం ప్రకటన తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి గత పదేళ్లుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవడం, సీనియర్ నాయకుని గా అనుభవం ఉన్నందున మండల పార్టీ అధ్యక్షుని గా నియమించగా, తన పై నమ్మకంఉండడం పట్ల పార్టీ మరింత బలోపేతం చేస్తానని తెలుపుతూ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత శ్రీకాంత్ కు మాజీ ఎంపి పరామర్శ

**- అధైర్యపడొద్దు-మెరుగైన వైద్యానికి కృషి చేస్తా.బోయినపల్లి వినోద్.**

**సూర్య. ఇల్లంతకుంట.**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటకు చెందిన రొడ్డ శ్రీకాంత్ ను కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ శనివారం పరామర్శించారు. రొడ్డ శ్రీకాంత్ అనే ఆర్ఎంపీ వైద్యుడు గత ఐదు నెలల క్రితం పిస్తుల ఆపరేషన్ చేయించుకుని ఆపరేషన్ వికటించి మూత్రనాళం ఆపరేషన్ కోసం మళ్ళీ ?8లక్షల వరకు ఖర్చు అవుతుండటంతో ఆపరేషన్ చేయించుకుందామంటే చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. వెంటనే స్పందించి యశోద వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ చేయాలని, మానవత దృక్పథంతో చూడాలని సూచించారు. ఈనెల 17 న శ్రీకాంత్ ఆపరేషన్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపిపి సుధగోని శ్రీనాథ్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, ఎంపిటిసి ఓగ్గు నర్సయ్య యాదవ్, తిరుపతి, మీసరగండ్ల అనీల్ కూమర్, మహేందర్, తదితరులున్నారు.

సూర్య

రాజన్న సిరిసిల్ల

## రాజన్న సేవలో ప్రముఖులు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఇరువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. దేవాదాయ శాఖ కమిషర్ అనిల్ కుమార్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, సీఐడి ఎస్పీ రామిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.

## అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతల వితరణ

**సూర్య బోయినపల్లి 03**



అయోధ్య శ్రీ రామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమన్ని బోయినపల్లి మండలం మానువాడ లో నిర్వహించారు. శ్రీ రామ భక్తులు ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను అందజేశారు. గ్రామ ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వికరించారు. అక్షింతలను ఇంట్లో పసుపు తొ కలిపి భద్ర పరుచుకోవాలని కోరారు. 22 వ తేదీన అయోధ్యా లో రాముడి ప్రతిష్టపన జరిగిన అనంతరం అక్షింతలను ఆశీర్వచనంగా తీసుకోవాలని అలాగే ఇంటిముందు దీపాలతో అలంకరించాలని కోరారు. రామ భక్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పశువుల గడ్డి వాము దగ్ధం

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన జంగము శంకర్ అనే రైతు పొలము వద్ద గడ్డి వామును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి పది గంటల సమయంలో గడ్డి వామును దగ్ధం చేసి వెళ్లారని, 15పశువులు మేసే గడ్డిని ఇలా దగ్ధం చేయడము చాలా బాధాకరమని జంగము శంకర్ అన్నారు.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

**సూర్య బోయినపల్లి**

అయోధ్య భవ్య రామ మందిరములో జనవరి 22వ రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రము సందర్భంగా రాములవారి అక్షింతలు బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో శనివారం రోజు ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగి రేణుక తిరుపతి, శ్రీనివాస్ ,కోటి ,కిరణ్ ,వెంకటేష్, కమలాకర్ ,సాయి దిలీప్, రామ భక్తులు పిల్లలు పాల్గొన్నారు.



# నూతన బ్యాంకును ఏర్పాటు చేయాలి

## - మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతిపత్రం



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో నూతనంగా ఏర్పడిన చిన్నంబావి మండల కేంద్రంలో బ్యాంకులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి వెల్టూర్ గుందిమల్ల సాధన సమితి నాయకులు పెరుమాళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. చిన్నంబావి మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇట్టి విషయంపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వీలైనంత త్వరగా బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తానని చిన్నంబావి అభివృద్ధి చెందుతున్న క్రమంలో బ్యాంకు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని, సంబంధిత బ్యాంకు శాఖ అధికారులకు లేఖ రాసి మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. భవిష్యత్తులో చిన్నంబావి మీదుగా 44 నేషనల్ హైవే అలంపూర్ చౌరస్తా నుండి వయా చిన్నంబావి, కొల్లాపూర్, లింగాల మీదుగా మరో నేషనల్ హైవే వస్తుందని చిన్నంబావిని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతానని మంత్రి జూపల్లి అన్నారు. యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఏర్పాటుకు అన్ని రకాల అవకాశాలను ఉపయోగించుకొని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బన్నెల శివ మల్లయ్య, పుసలపటి కురుమయ్య, ఎనుముల పరశురాముడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ సంధ్యను సన్మానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వనపర్తి మండలం చిమనగుంట గ్రామానికి సంధ్య జిల్లా కోర్టులో ఉద్యోగం పొంది న సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తాను శ్రీ సాయి స్టడీ సర్కిల్ మహబూబ్‌నగర్‌లో కోచింగ్ తీసుకోవడం ద్వారా, కోచింగ్ సర్కిల్ డైరెక్టర్ చారి, అధ్యాపక బృందం వారి ప్రత్యేక శిక్షణ,శ్రద్ధ వల్ల ఉద్యోగాన్ని సంపాదించానని సంధ్య తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ చారి, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకరు ఎమ్మెల్యే... మరొకరు గ్రామ సర్పంచ్ ఒకే వేదికపై తల్లీ ..తనయ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యేగా తన కుమారుడు జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజయం సాధించిన విషయం తెలిసిందే. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో తల్లి తనయుడు ఒకే వేదికపై పలు అంశాల గురించి అధికారులతో చర్చించారు. రంగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ గా ఉన్న జనంపల్లి శశికళ రెడ్డి తన కుమారుడు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మొదటిసారి నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారిద్దరూ ఒకే వేదికపై పాల్గొని అధికారులతో, ప్రజాప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తల్లి.. తనయుడు ఒకే వేదికపై మాట్లాడుతుండగా సమావేశానికి హాజరైన పలువురు వారి ఇరువురి గురించి చర్చించుకోవడం విశేషం.

# సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

## - సంక్రాంతి సంబరాల్లో  మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 29వ వార్డలో గోపినాథ్ జ్యువేలర్స్ గోపినాథ్, గాయిత్రీ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈముగ్గుల చూస్తుంటే గ్రామీణ వాతావరణం కనిపిస్తుందన్నారు. సందేశాత్మకంగా ముగ్గులు వేసిన మహిళలను ఆయన అభినందించారు.  ఈ పోటీలో మొదటి బహుమతి కీర్తి, రెండవ బహుమతి శ్రీలత, మూడవ బహుమతి రజితలకు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ ముగ్గులపోటీలో ప్రతి మహిళ కు మాజీమంత్రి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ ముగ్గల పోటీల కు పర్యవేక్షకులుగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి వ్యవహరించారు. పోటీలు ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలోమీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,బండారు కృష్ణ, రంజిత్ రెడ్డి,రమేష్ చంద్ర, సయ్యద్. జేమీల్,యుగంధర్ రెడ్డి, ముద్దుసర్, నందిమల్ల సబ్బు, ఇంతియాజ్, రమేశ్ కాలనీవాసులు తదితరులు  పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు




**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** శనివారం ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా “తెలుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరై ప్రారంభించి రెండు టీమ్ లకు టాస్ వేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు. కబడ్డీ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి అని, అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు ఐక్యతతో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు దేవుని ఆశీస్సులతో గ్రామంలోని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు దినదినాభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# వత్తుగుండ్ల, కంసాన్ పల్లి గ్రామాల శివారులో చిరుతలు

## - 12 నెలల చిరుత మృతి

## - సంఘటన స్థలాన్ని చేరుకున్న రేంజ్ అపిసర్లు నారాయణ రావు రఘునాథ్ స్థానిక ఎస్ఐ శ్రీనివాసు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం వత్తు గుండ్ల,కంసాన్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గట్టు ప్రాంతంలో ఓ రైతు జింక కన్కప్ప ప్ప పొలంలో శనివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో మూడు చిరుతలు రైతులకు కాన వచ్చాయి. అయితే ఇందులో ఓ పెద్ద చిరుతతో పాటు మరో చిన్న చిరుత గట్టు ప్రాంతానికి వెళ్లగా మరొక చిరుత పొలంలో అనారోగ్యముగా నిదానంగా తిరుగుతూ కాన వచ్చింది.ప్రజలు దగ్గరికి వెళ్లిన ఆ చిరుత తమకేమీ పట్టనట్లుగా ముందుకెళ్తూ కాన వచ్చింది. దాంతో చాలా మంది యువకులు ఆ





చరుత దగ్గరికి వెళ్లి సెల్ఫీ ఫోటోలు సైతం దిగారు. నారాయణపేట నుంచి ఫారెస్ట్ అధికారులు రేంజ్ అపిసర్లు నారాయణ రావు రఘునాథ్ స్థానిక ఎస్ఐ శ్రీనివాసు  ఏ ఎస్ఐ అరుణ్ , పారెస్ట్  అధికారులు లక్ష్మణ్ ,సంతోష్  స్థలానికి చేరుకున్నారు  చివరకు అనారోగ్య కారణంతోనే పులి మృతి చెందినట్లు సమాచారం పోస్ట్ మార్టం తర్వత పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.